# నిరుద్యోగులకు ఉచిత స్వయం ఉపాధి శిక్షణ

## ఏపీబైరెడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం

ఈనాడు, హైదరాబాద్: నిరుద్యోగులైన గ్రామీణ ప్రాంత పురుషులకు సాంకేతికాంశాలలో ఉచితంగా స్వయం ఉపాధి శిక్షణ ఇస్తున్నట్లు ఏపీ బ్యాంకర్ల గ్రామీణ, ఔత్సాహికుల అభివృద్ధి సంస్థ (ఏపీబైరెడ్) సంచాలకు సీవీ సుబ్బారావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30నుంచి 45 రోజులపాటు ఈ శిక్షణ కార్యక్రమాలుంటాయి. 18 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్కులే ఇందుకు అర్హులు. మొబైల్ సర్వీసింగ్ (కనీస విద్యార్హత: ఎస్ఎస్సీ ఉత్తీర్ణత), ఎంఎస్ ఆఫీస్, అడ్వాన్స్‌డ్ పీసీ హార్డ్‌వేర్, అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ నెట్‌వర్కింగ్ (ఇంటర్ ఉత్తీర్ణత), గృహ సంబంధిత ఎలక్ట్రీషియన్, వ్యవసాయ పంపుసెట్ల మరమ్మతులు (ఎస్ఎస్సీ ఫెయిల్, ఆపైన) అంశాల్లో శిక్షణ ఇస్తారు. శిక్షణ కాలంలో ఉచిత భోజన, వసతి సౌకర్యంతో పాటు, శిక్షణ పొందినవారి రానుపోను రవాణా ఖర్చులు చెల్లిస్తారు. పూర్తి వివరాలను www.apbired.org వెబ్‌సైట్‌లో చూసుకొని, ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. 040-60026350/60026351 నెంబర్లకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు.